---

# అంతర్యామీ అలసితి సొలసితి

ప: అంతర్యామీ అలసితి సొలసితి ఇంతట నీ శరణిదే చొచ్చితిని

చ: కోరిన కోర్కెలు కోయనికట్లు తీరవు నీవవి తెంచకా

భారపుబగ్గాలు పాపపుణ్యములు నేరుపుల బోవు నీవు వద్దనకా

చ: జనుల సంగముల జక్కరోగములు విను విడువవు నీవు విడిపించకా

వినయపు దైన్యము విడువని కర్మము చనదది నీవిటు సంతపరచకా

చ: మదిలో చింతలు మైలలు మణుగులు వదలవు నీవవి వద్దనకా

యెదుటనె శ్రీ వేంకటేశ్వర నీవదె అదన గాచితివి అట్టిట్టనకా

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla